


# ఏది ముఖ్యం?

పంతుల జోగారావు

ఉదయం నుంచీ వాన.

లచ్చికి గుండె గుబులు గుబులుగా వుంది. వాన అంతకంతకూ ఎక్కువయే సూచనలే గాని తగ్గుముఖం పట్టే ధోరణి కనిపించటంలేదు. డబ్బుల్లేక రెండేళ్ల నాటి పాక నేయించనందున పూరి జారిపోయి, వెన్ను వంగిపోయి పడిపోయేలా వుంది. మట్టిగోడ పెచ్చులూడిపోయి వుంది. దానికి తోడు ఈ వర్షమొకటి. ఇల్లంతా కారిపోతోంది. బట్టలన్నీ తడిసి ముద్దయి పోయాయి. పెరటివైపు పల్లం జాగాలో నుంచి నీళ్లు ఇంట్లోకి పొచ్చుకు వచ్చేస్తున్నాయి. వాటిని సిల్వర గిన్నెతో ఎత్తి బయటికి పోస్తోంది లచ్చి.

'అమ్మా, వాన్లోకి వెళ్లనా?' అడుగుతోంది ఆరేళ్ల నాగరత్నం.

'ఎల్లానమ్మా—ఈ దిక్కుమాలిన వాన్లో వెళ్లేనా' అంటూ లచ్చి నిట్టూర్చింది.

ఇంట్లో అగ్గి రాజెయ్యడానికి గింజలూ లేవు పొడి జాగా కూడా లేదు. 'ఏం ఇకులో ఏమో' బాధగా అనుకుందామె. ఇవాళ పనిలోకి వేగిరం రమ్మని జయమ్మ గారు మరీ మరీ చెప్పారు-

ఇవాళ వాళ్ళ పాప శశి పుట్టినరోజునట! సాయంత్రం పార్టీ అదీ వుంటుంది. ఆ పాప పుట్టినరోజు పండగలు జయమ్మ గారూ వాళ్ళూ ఎంతో ఘనంగా చేస్తూ వుంటారు. సరిగ్గా పాప పుట్టినరోజునే నాగరత్నం కూడా పుట్టింది. దీని పుట్టినరోజు ఇవాళే- పుట్టినరోజు పండగలూ, ఆ వేడుకలూ అన్నీ కలిగిన వాళ్ళకేగాని తమలాంటి వారికెలా కుదురుతాయి? లచ్చికి కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. 'కనీసం దాని అయ్య బతికుండినా ఇయ్యాల దీనికో గుడ్డముక్క కొని పెట్టి వుండేవాడు. ఆ అదృష్టం కూడా నా మొహాన లేదు ఇది! చింపిరి జుట్టుతో, చిరిగిన గౌనుతో- ఏ అచ్చటా ముచ్చటా తీరకుండా దీని బతుకు ఇంతే కాబోలు... ఈ నాలాంటిదాని కడుపున పుట్టి ఏం బావుకుంటుంది, మరి?

పెద్దింటి బిడ్డగా పుడితే ఎంత గొప్పగా పెరిగి వుండేది? ఇవాళ శశిని చూడటానికి రెండు కళ్ళూ చాలవు – మెడలో బంగారు గొలుసూ, తలంటు పోసుకొన్న జుట్టు సుతారంగా మీదకి ఎగదోసుకుంటూ రెపరెపలాడే కొత్త బట్టలతో – నవ్వుతూ, సరదాగా ఆడుతూ, పాడుతూ వుంటుంది ఏటా పార్టీ ఎంతో గొప్పగా చేసారు. సాయంత్రం చాలామంది వస్తారు. ఎన్నో బహుమతులు తెస్తారు. తనకి వూపిరి సలపనంత పని వుంటుంది. శశి కొవ్వొత్తుల్ని ఆర్పి కేక్ కోస్తుంది. అంతా నవ్వుతూ చప్పట్లు కొడతారు. అందరికీ శశి అంటే ముద్దే. అంతా దానిని ముద్దు పెట్టుకుని మెచ్చుకుంటూ ఉంటే జయమ్మగారి ముఖం ఆనందంతో వెలిగిపోతుంది.

కాని. కాని. తనబిడ్డ నాగరత్నం పాపం పుట్టినరోజు నాడు ఎలాంటి ముచ్చటా తీర్చుకోలేదు. చివరకి కొత్త గౌను కూడా కుట్టించలేక పోయింది తను. ఈ మధ్య తను మంచాన పడిపోవడంతో మందులకీ మాకులకీ నెల జీతం ముందుగానే తీసుకుని ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఇంక ఇవాళేం గుడ్డముక్క కొంటుంది? కనీసం దానికి కడుపు నిండా ఇంత అన్నం ఈ రోజయినా పెట్టగలుగుతుందా!'

లోగుండెలో ఏడుస్తున్నట్టుగా లచ్చికే తెలియదు కళ్లనుంచి ఉబికిన వెచ్చని కన్నీళ్లు బుగ్గలమీదనుంచి జారిపోతున్నాయి.

'అమ్మా, ఏడుస్తున్నావెందుకే?' నాగరత్నం బెరుకు భయంగా అడుగుతోంది. గబ గబ చూసింది లచ్చి కన్నీళ్లు తుడుచుకుంది 'లేదమ్మా ఏడుపు నాగూ... ఇయ్యాల నీ పుట్టినరోజు కదూ?... జయమ్మగారి యింటి నుంచి సాయంత్రం వచ్చేటప్పుడు నీకు తినడానికి బువ్వతో పాటు పిప్పరమెంట్లూ అవీ, అన్నీ తెస్తానమ్మా- ఏం?' అంది.

'పిప్పరమెంట్లే! అవ్వ! అవ్వి నాకే యిచ్చెయ్యాలి ఏం' నాగరత్నం సంతోషంతో చప్పట్లు కొడుతోంది.

ఆ పిల్లని చూసి ఏడవాలో, జాలిపడాలో తెలియక బాధగా నిట్టూర్చింది లచ్చి. 'సుద్దపల పక్కింటి వస్తేగ కోమటోడి కొట్లోంచి శీకాయపొడి పొట్లం తెచ్చి దీనికి నీళ్లుపోసి తలంటాలి' అనుకుందామె. మరో గంటకి వాన తెరిపి యిచ్చింది. లచ్చి జయమ్మగారింటికి బయలుదేరింది.


* * *

ఉదయం నుంచీ వాన.


జయకి గుండె గుబులు గుబులుగా వుంది. వాన అంతకంతకూ ఎక్కువయే సూచనలే



యూకాన్ ఫార్మా, విజయవాడ - 2.



బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.





# ఏది ముఖ్యం?

తప్ప తగ్గుముఖం పట్టే ధోరణి కనిపించటంలేదు. ఇన్విటేషను కార్డులు ప్రింటింగు లేటవడంచేత ఇవాళ్టి వుదయం వరకూ వాటిని అందరికి పంపించి పార్టీకి పిలవడానికే పడలేదు. ఇంకా ఎక్కడివను అక్కడే వున్నాయి. దానికితోడు యీ వర్షమొకటి. ఇల్లు పెద్దదే. బయట ఎంత కుండపోతగా వర్షం పడుతున్నా హాయిగా, వెచ్చగా పార్టీ జరిపించవచ్చు. కాని వచ్చే వాళ్లకి ఇబ్బంది కదా పాపం అని ఆమె విచారిస్తోంది. లచ్చి యింకా పన్లోకి రాకపోవటంతో ఆమె చిరాకు మరింత ఎక్కువై పోతోంది. ఆమెకు ఆందోళనగాను, విసుగ్గాను వుంది. 'ఇవాళే దాని కూతురి పుట్టినరోజు కూడానట! దానికింక అలంకారాలు చేస్తూ కూర్చుంది కాబోలు. తినడానికి మెతుకలుండవుకానీ ఆర్భాటాలకేం తక్కువుండదన్నట్టు — దానికి పుట్టినరోజు వేడుకలు జరిపించాల్సి వచ్చింది కాబోలు. ఛీ ఛీ! ఈ లోకాన మనుషులింతే — మారరుగాక — మారరు — దీన్ని నమ్ముకుని కూచుంటే యివాళ పార్టీ భాగానే అయేటట్టుంది' అని రుసరుసలాడి పోతోంది.

'ఏమిటి మమ్మీ — ఎవరిమీద కోపంగా వున్నావు?' అడుగుతోంది బేబి! 'లేటుగా లేచానని నామీదే కదూ?' అని. జయలో చిరాకు క్షణకాలం మాయమై చిరునవ్వు చోటు చేసుకుంది.

'నో బేబి — యూ ఆర్. వెరీ గుడ్ గర్ల్ — నువ్వు రోజూ కంటె బుద్ధిగా ముందుగానే లేచావుగా! ఆ డర్టీ క్రీచర్ లచ్చి పన్లోకి రాలేదింకా—' అంటూ బేబి బుగ్గమీద చిటికె వేసింది. బేబి కిలకిలా నవ్వింది. 'పద బేబి — షాంపూతో తలంటు పోసుకుందువుగాని' అంటూ తొందర పెట్టింది జయ.

ఇద్దరూ బాత్‌రూంలోకి దారితీసారు. బేబికి స్నానం పూర్తి చేయించి డ్రస్ చేసే వేళకి వర్షం కొంచెం తెరపియిచ్చింది. లచ్చి కూడా వచ్చింది.

'మై గుడ్‌నెస్' జయ ఇంగ్లీషులో సంతోషిస్తూ నిట్టూర్చింది.

సాయంత్రం మరింక వర్షం లేదు. వాతావరణం పొడిగా అయింది. బేబి పుట్టిన

రోజా ఫంక్షను ఘనంగా అయింది. చాలా మంది అతిథులు పాల్గొన్నారు.

ఆ వేడుకంతా చూస్తూవుంటే లచ్చికి మతి పోతోంది. ఆమె మనసంతా దింతో వెలితిగా, దిగులుగా బాధాకరంగా తయారయింది. యాంత్రికంగా అపనీ యీ పనీ చేసుకుపోతోంది. మధ్యలో జయమ్మ విసుక్కుంటూ తనపై కేకలు వేస్తూంటే మౌనంగా భరిస్తోంది. ఆమెకి బేబిని చూస్తూవుంటే నాగరత్నమే కళ్ళముందు మెదులుతోంది. తను, అన్నం లడ్డూలు అవీ తెస్తానని ఆకలితో వొళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు తెన్నులు చూస్తూ వుంటుంది పాపం! ఈ పార్టీ చూస్తే తొమ్మిదింటిక్కానీ పూర్తయేలా లేదు. చూసి చూసి విసిగిపోయి — 'అమ్మ యింతే —ఏంలేదు— అంతా అబద్ధం' అనుకొని కుక్కిమంచం మీద పడుకొని నిద్దలోకి వొరిగిపోతుంది కాబోలు. ఛీ! ఏం పాపిష్టి జన్మ తనది! బిడ్డకి ఒక్కరోజయినా — అందులోకీ పుట్టినరోజా నాడయినా కడుపు నిండా తినిపించి సుఖపెట్టగలిగే శక్తి లేదు. ఉదయం వర్షానికి బట్టలన్నీతడిసిపోయాయి. ఇంకా ఆరేయో లేదో — అతడి గౌను ఎప్పుడారుతుందా అని చూస్తూ ఒంటి మీద గుడ్డ లేకుండా కూచుని వుంటుంది ... లచ్చికి దుఃఖం పెల్లుబికి వస్తోంది.

'లచ్చీ— ఇవన్నీ లోపల గదిలో వుంచు' అంటూ పెద్ద బాస్కెట్ నిండా బేబీకి వచ్చిన ప్రెజంటేషను వస్తువులు చూపించింది జయ.

అవి అందుకుని గది లోపలకి వెళ్ళింది లచ్చి. అవన్నీచూసి ఆమెకళ్ళు ఆశ్చర్యంతో విప్పారాయి. అబ్బ! ఎన్నో! ఎన్నిరకాల ఆటవస్తువులు! ఎన్ని అందమయిన గౌన్లు! గొప్పవాళ్ళు ఏంచేసినా గొప్పగానే చేస్తారు.

ఒక్కొక్క వస్తువునీ తీసి ప్రక్కనే టేబిలుమీద పేరుస్తున్న లచ్చికి మనసులో తళుక్కున ఓ ఆలోచన మెరిసింది. అంతలోనే— తనకొచ్చిన ఆలోచనని తలుచుకుని ఆమె నిలువునా వణికిపోయింది. కాని ... కొంత మానసిక ఘర్షణ చెలరేగాక ఆమె మనస్సుపెట్టిన వత్తిడులకులొంగిపోయింది! ఇన్ని ఫ్రాక్‌లలో ఒక్కటి— ఒక్కటంటే ఒక్కటి తన బిడ్డకోసం తీసుకుంటే— ఎవరికి తెలుస్తుంది? జయమ్మ ఇంటికి తీసికెళ్ళమని అన్నం, తీపి పదార్థాలు పెడ్తుంది తప్ప— నోరు విడిచి అడిగినా, ఒక్క గౌను తీసికెళ్ళమని అంటుందా?

లచ్చి యిప్పుడు మంచి చెడ్డలు బేరీజు వేసే స్థితిలో లేదు. తను చేస్తున్న పని తప్పని తెలుసు. కాని— ఆమె తన బిడ్డ దైన్యం గుర్తుకొచ్చి, మనసు ఉగ్గబట్టలేకపోయింది. ఎవరూ చూడటం లేదని నిశ్చయించుకున్నాక— వణుకుతున్న చేతులతో ఓ ఫ్రాక్‌తీసి మడతపెట్టి చీరలో ఇముడ్చుకుని దాచేసింది.

* * *

పార్టీ అంతా ముగిసేసరికి తొమ్మిది దాటింది. అతిథులందరూ వెళ్ళిపోయారు. లచ్చి ఆ పనీ యీ పనీ పూర్తిచేసుకుని జయతో చెప్పడానికి వెళ్ళింది.

జయ పార్టీతో బాగా అలసిపోయి— అయినప్పటికీ ఆనందం సంతృప్తి నిండిన మనసుతో— హాయిగా ఫోంబెడ్‌మీద పడుకుని వుంది. మీద ఫేను గిరగిరా తిరుగుతూ చల్లని గాలిని విసురుతోంది. ట్యూబ్‌లైటు కాంతి గదంతా చల్లగా వ్యాపించి వుంది. ఆమె భర్త ప్రక్కనే సోఫాలో హాయిగా కళ్ళు మూసుకుని టేప్‌చేసిన హిందీ పాటల్ని టేప్‌రికార్డర్‌లో వింటున్నాడు. క్రొత్త బట్టలతోనే అమ్మ గుండెలమీద తలపెట్టుకుని కలవారి బిడ్డకి వుండే అందమైన కళతో నిశ్చింతగా నిద్రపోతోంది బేబి.

'వెళ్తొస్తానమ్మా' అంది లచ్చి.

'ఊఁ...' మత్తుగా మూలిగింది జయ.

లచ్చి గుండె ఝల్లుమంది. వెళ్ళేటప్పుడు గుర్తుచేస్తే అన్నం, సేమ్యా, మిఠాయిలూ అన్నీ యిస్తానని చెప్పింది జయమ్మ!


'అమ్మగారూ!' ఆమెకు తన పునికి గుర్తు చేయాలనే ఆరాటంతో మరోసారి పిలిచింది లచ్చి.


జయమ్మ బరువుగా కళ్ళు తెరిచింది. 'వెళ్ళిరాలచ్చి— బాగా అలసటగా వుందే — ఇప్పుడు లేచే వోపికలేదు - రేపు పొద్దుటే స్వీట్లూ అవీ పెడతాలే — వెళ్ళేటప్పుడు వీరన్నతో తలుపులు వేసుకోమని చెప్పు—' అనేసి కళ్ళు మూసుకుని బేబిని దగ్గరకు తీసుకుంది. చెదిరిన మనసుతో దుఃఖ భారంతో వివర్ణమయిన ముఖంతో బాధగా యింటికి బయలుదేరింది లచ్చి.

* * *

లచ్చి తలుపుతోసి లోపలికి ప్రవేశించేసరికి 'అమ్మా వచ్చావే' అంటూ మంచం మీద లేచి కూచుంది నాగరత్నం.

ఇంత రాత్రయినా నిద్రపోకుండా మేల్కొనివున్న కూతుర్ని చూసి దుఃఖం ఆగలేదు లచ్చికి. పిచ్చిముండ — తన రాక కోసం గంపెడాశతో ఎదురు చూస్తోంది కాబోలు!




చాకలి రావడంలేదా ?
వాషింగ్ మెషీన్ కొనండి
బట్టలు ఎక్కువ కాలం మన్నుతాయి
కరెంటు ఖర్చు నెలకు రు. 1-50 మాత్రమే
సంప్రదించండి :
సోనోవిజన్.
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.



ఎందువలన దేవీదయాళ్ ప్రెషర్ కుక్కర్
మీకు ఆదర్శమైనదో తెలుసా?
ఇందుకు రెండే 2 ముఖ్య కారణాలు! ఇది మిక్కిలి సరసమైన ధరలకు అనేక పరిమాణములలో లభిస్తుంది.



దేవీ దయాళ్ ప్రెషర్ కుక్కర్లు మాత్రమే మీకు 13 పరిమాణములలో, అది పెద్దదైనా లేక చిన్నదైనా ప్రతి కుటుంబమునకు తగినట్టుగా, లభిస్తాయి.


డీలక్స్


ప్రిన్స్

- 70% ఇంధనపు ఖర్చు పొదుపు చేయండి.
- వేగముగా, అనేక రకాలు వంట చేయండి.
- స్వాభావికమైన రుచి, మరియు విటమినులు యేమాత్రం తగ్గవు.
- డీలక్స్ నమూనా: 4, 5, 6, 7. 8, 10, 12·5, 15 లీటర్లు.
- ప్రిన్స్ నమూనా: 4. 5. 6. 7, 8 లీటర్లు.

అల్‌మాన్ ప్రత్యేక అల్యూమినియం, మాంగనీసు మిశ్రమంతో తయారైనది.

ఉత్పత్తిదారులు.
దేవీదయాళ్ అల్యూమినియం ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్.
ఘజియాబాద్ (యు. పి.)

చాలా త్వరగా వంట చేయవచ్చు.
అసలు రుచి అలాగే వుంటుంది.
దేవీదయాళ్
ప్రెషర్ కుక్కర్

Kiron D-8

Export enquiries to: M/s. BRALCO-METAL INDUSTRIES
GUPTA MILLS ESTATE REAY ROAD, BOMBAY-10

వ్యాపార వివరములకు : మెస్సర్స్ మాయా ఎంటర్‌ప్రైజెస్,
11/12/1462, రాఘవేంద్రనగర్, సికింద్రాబాద్.

హైదరాబాద్ :— మె. స్టీల్ ప్యాలెస్, నాంపల్లి రోడ్డు, మె. రాయల్ డిపార్టుమెంటల్ స్టోర్సు, 3—5—1092/5/A, నారాయణగూడ : మె. మమతా స్టీల్ ప్యాలెస్, న్యూ మలక్‌పేట : మె. జయా స్టీల్ హౌస్, న్యూ మలక్‌పేట : మె. గుప్తా స్టీల్ ప్యాలెస్, 1–8–27/124, 13, చిక్కడపల్లి : మె. భాటియా & సన్సు, వై. ఎం. సి. ఎ. దగ్గర, నారాయణగూడ, సికింద్రాబాద్ : మె. [illegible] ఐరన్ వర్క్స్, ఆర్. పి. రోడ్డు : మె. స్వామ్ ఏజెన్సీస్, ఆర్. పి. రోడ్డు, విజయవాడ : మె. పార్వతి వెరైటీ సెంటర్, ఏలూరు రోడ్డు.


# ఏది ముఖ్యం ?

ఈ పేదతల్లి దానికేం తేగలదు ?

లచ్చికి - వెంటనే జయమ్మగారింటి నుంచి తాను దాచి తెచ్చిన గౌను సంగతి గుర్తుకు వచ్చింది. ముఖం విప్పారింది. 'గౌను చూపిస్తే వెర్రితల్లి ఎంత మురిసి పోతుందో !' అనుకుంటూ 'నాగూ ! నీకేం తెచ్చానో తెలుసా ? చూడు !' అంటూ గౌను తీసి గర్వంగా చూపించింది.

తను ఆశించిన సంబరం దాని ముఖంలో కనిపించలేదు లచ్చికి.

'ఏంవే ! గౌను బాగులేదూ ?' అనడిగింది దిగులుగా. నాగరత్నం వెంటనే జవాబు చెప్పలేదు. ఓ క్షణం ఆగి అంది "అది కాదే అమ్మా - బువ్వ - బువ్వతెచ్చావా - బువ్వేదమ్మా ?" అని.

లచ్చి నిర్ఘాంతపోయింది. ఏం సమాధానం చెప్పగలదు మరి !

# అవీ ఇవీ అన్నీ

## ఒక ఊరి కథ

వెండితెర నవల. రచన : శ్రీయుతులు శ్రీకాంత్, కె.వి.ఆర్. మూర్తి. మూలం : శ్రీ ప్రేమ్‌చంద్ కథన్. 68 పేజీలు. వెల 60 పైసలు. ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-4.

## ఆవేదన

వచన కవిత్వం. రచన : శ్రీ కొడాలి దామోదరయ్య. 64 పేజీలు, వెల రూపాయిన్నర. ప్రతులకు : విజ్ఞాన సాహితి, విజయవాడ-2.

## ఆపదుద్ధారక స్తోత్రము

భారత భారతి ప్రచురణ. 16 పేజీలు, వెల 50 పైసలు. ప్రతులకు : శ్రీ ఆర్. వి. ఆర్. మూర్తి, భారత భారతి, శ్రీ గీతా పవర్ ప్రెస్, విజయనగరం— 531 202.

## రూర్కెలా ఆంధ్రులు

ఆంధ్రా అసోసియేషన్, రూర్కెలా వారి ఆధ్వర్యమున ఆరవ వార్షిక తెలుగు నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు 1979 మార్చి 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్నారు. దరఖాస్తులు మాకు చేరవలసిన తేది 31—1—1979.

పోటీలలో పాల్గొనగోరే సంస్థలు శ్రీ వి. ధర్మారావు, కార్యదర్శి, ఆంధ్రా అసోసియేషన్, బి. 68, సెక్టర్—19, రూర్కెలా—769 005కి వ్రాసి కనుక్కోవచ్చును అని కార్యదర్శి తెలిపారు.